కథానిక

# ఒంటె ప్రయాణించే దారిలో-

పోగుల కోటేశ్వర రావు

చీకూ చింతా లేకుండా సంసారం ఈదడాని కేమి, జీవితంలో ఏమాత్రమైనా మాధుర్య మనబడే వస్తువును రుచిచూడడాని కేమి, సాఫీగా బ్రతుకుబాటన నడిచిపోవడాని కేమి, ఇవి రోజులుకావని ఏనాడో తీర్మానించుకున్నాడు వెంకటేశ్వరరావు. అయితే మానవ జన్మ ఎత్తాడు గనక గొప్పగా ప్రయత్నాలు చేయడం, ఫలితం కోసం ఎదురు చూడటం, పరిపాటిగా జరుగుతూన్నది. ఒకప్పుడు ఆశతో ఎదురుచూచి చివరకు లేశమాత్రం గూడా ప్రతిఫలం పొందకపోవడం కద్దు. మరొకప్పుడు తల పెట్టిన ప్రయత్నంనుండి త్వరలోనే విరమించడం గూడా సంభవించేది. ఇంకొకప్పుడు బ్రతుకుమీద నిస్పృహచెంది బైరాగి తత్వాలు ఆలాపన చేస్తూండటం అతనిలో గమనించవచ్చు. వేరొకప్పుడు ధ్యానంలో మునిగివుండగా అతన్ని చూడవచ్చు. ఎన్నిమాటలు చెప్పినప్పటికీ కడకు తేలిన సారాంశమేమంటే– వెంకటేశ్వరరావు ఏ సత్రానికీ పరుగెత్తుకుపోలేదు; ఏ మఠంలోనూ తీర్థం పుచ్చుకోలేదు- ఇంకా ఇక్ష్వాకులనాటి ఇంజనీరింగును స్మరణకు తెచ్చే ఆ అద్దెకొంపలోనే పడివుండి, భార్యా, పిల్లలతో, కాపురం వెలగబెడుతూనే వున్నాడు.

గ్రహాలైనప్పటికీ ఏనాటికైనా స్థితి తప్పి ప్రవర్తిస్తయ్యేమోగాని అతని దైనందిన కార్యక్రమం ఒక్కనాడు కూడా గతరోజునకు తు. చ. తప్పి నడవలేదు. రాత్రిపూట యే వేళకు పడుకున్నప్పటికీ తెల్లవారి నిద్రలేవడం మాత్రం అల్లసూరయ్య దర్శనం అయిన తర్వాతనే! ఇంకొక బారెడుప్రొద్దు ఎక్కేవరకూ ఆఫీసునుండి వెంట తెచ్చుకున్న ఫైల్సు తిరగవేసుకుంటూ కూర్చుని దగ్గర కొచ్చిన పిల్లల్ని దూరంగా తరిమివేస్తూండగానే, ఇంతలో తాణా గంటలు అతని చెవుల్లో గింగిరాలు తిరుగుతూ మోగుతయి. ఏవో ఉప్పుడు బియ్యం గుగ్గిళ్లు అయినప్పటికీ అలవాటుబడ్డ ప్రాణం గనక అయినట్టు పోయినట్టు నాలుగు మెతుకులు గొంతులోకి జారనిచ్చి ఆఫీసుకు హాజరై, తిరిగి ప్రొద్దుక్రుంగిపోయిం తర్వాత ఒక అరగంటకు గూడు చేరుకునేవాడు. పిల్లవాడు ఏం చదువుతున్నాడో, ఏమిటో కాస్త ఆతీగతీ కనుక్కుందామని ఆరాట పడుతూండగానే నడుములు వొంచుకుపోయి రెప్పలు బరువెక్కేవి.

ఆరోజు ఆదివారం గావడంచేత కొంచెం విశ్రాంతిగా కూర్చుని తీరిగ్గా పేపరు తిరగేస్తున్నాడు వెంకటేశ్వరరావు. అభ్యుదయమే ఆదర్శంగా ఎంచుకుని అనన్య ప్రచారం కలిగిన ఆంధ్ర దినపత్రిక ప్రతి ఒక్క అయిటమూ బీరుబోకుండా చదివి పారేస్తున్నాడు. "తారాశక్తి - చంద్రశక్తి" తాటికాయంత అక్షరాల్తో వెంకటేశ్వరరావు తలదిమ్మును ఒక్క దెబ్బలో నులిపేసినవి. అంతవరకూ అక్కడ అన్నార్తుని మరణం, ఇక్కడ అనాథుని ఆత్మహత్య, ఆవూళ్ళో కోతుల భాగోతం, ఈ గ్రామంలో కొంగ జపం, ఆ దేశంలో నూనె గనులు, రాజకీయాలు, ఈ ప్రభుత్వంపై అల్లరిమూక తిరుగుబాటు,-ఇలాంటి వార్తలమధ్యపడి కొట్టుకున్న వెంకటేశ్వరరావు ఈ శీర్షిక అద్భుతమైన రిలీఫ్ ఇచ్చినట్టుగా అనుభవించాడు. ఉత్తరాషాఢ రెండవ పాదంక్రింద వ్రాయబడిన వర్తమానాన్ని తదేక దృష్టితో తిలకించాడు.

"ఈ వారం మీ గ్రహస్థితి అత్యున్నత స్థాయిని అందుకున్నదని చెప్పడంలో ఎంతమాత్రమూ అతిశయోక్తి లేదంటే నమ్మండి. మీరు ఇంతకాలంగా అనుభవిస్తున్న దుర్భర పరిస్థితినుండి ఎన్నదగినంతగా మార్పు పొందేం

దుకు అన్ని విధాలా అవకాశాలు కన్పిస్తున్నవి. బుధుడు ఉచ్చస్థితిలో నుండటంవల్ల మీ తెలివితేటలు అక్షరాలా అమల్లోకి వస్తాయి. ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా, భీరువులై పారిపోక, ధీరులుగా నిలబడి కార్యసాధనకు పూనుకోనండి. అప్తులని చెప్పుకుంటూ మిమ్మలను అగచాట్లు పాలుజేసేందుకు, అన్యాయానికి గురిచేసేందుకు, అక్రమానికి ఆలవాలం చేసేందుకు, అనేకమంది ప్రయత్నించవచ్చు. తస్మాత్ జాగ్రత! కేవలం నల్లగావున్నవి నీళ్ళు అని తెల్లగా వున్నవి పాలు అని మోసపోవద్దు. తాడువేసి పాముని, పామువేసి తాడని అనిపించగలవాళ్ళు కొందరున్నారని మరువకండి. చాకచక్యం ప్రదర్శించి పురోగమించడానికి ఇదే మంచి తరుణం. చేతులారా జారవిడువకండి. మీ పిల్లల ఆరోగ్యాన్ని గురించి కొస్త శ్రద్ధ వహించడం సముచితం. భార్యదగ్గర మీ వృత్తి వ్యాపారాలకు సంబంధించిన రహస్యాలేవీ బయట పెట్టవద్దు. స్త్రీబుద్ధిః ప్రళయాంతకః అన్నారు పెద్దలు!''

ఉక్కిరిబిక్కిరై పోయాడు వెంకటేశ్వరరావు. కొద్ది గజాల దూరంలో పిల్లవాడు విసిరిన బొంగరం గుక్కబట్టి గిర్రున తిరుగుతూన్నది. ఎంత ప్రయత్నించినప్పటికీ అతని మనస్సు మామూలు స్థాయిని చేరుకోలేక పోయింది.

అతని జీవిత వృక్షం విశాలమైన కొమ్మలుగా వ్యాపించబోతున్నది గదూ!

అతని భవిష్యత్తు బంగారుబరిణెలో భద్రంగా నుంచబడి 'సీల్' చేయబడిందా?

ఎంతమాట! ఆ ఆదివారం ఎంతటి పర్వదినం! ఎటువంటి శుభవార్త అందజేసిందంటేను!

కూర్చున్నవాడు తాపీగా లేచి నిలబడ్డాడు. ఆలోచన ఏమీ పాలుబోవటం లేదు. అంతకంతకూ అతని మనస్సుకూ, శరీరానికీ దూరం ఎక్కువైపోతున్నది.

ఆ రోజు క్షణం తీరికలేకుండా ప్రొద్దు గ్రుంగిపోయింది. డబ్బు రూపంలో ఆదాకోసం భావ రూపంలో కుప్పలు తిప్పలుగా పెట్టుబడి కుమ్మరించేశాడు వెంకటేశ్వరరావు.

ఇదివరలో అనేకసార్లు వెంకటేశ్వరరావు వెర్రి మొర్రి ఆలోచనలతో తల్లకిందులైపోతున్నప్పుడు భార్య వెంటనే గ్రహించి ఆమె అమృతహస్తంతో అతని ముఖాన్ని తడుముతూ వేడెక్కిన బుర్రను చల్లార్చి తిరిగి విశ్రాంతి చేకూర్చేది. అయితే ఇప్పుడు అలాంటి అవకాశాన్ని ఆమెకు కలుగజేస్తే ఎంత ప్రమాదమో వెంటనే అంచనా వేసుకున్నవాడై, వెంకటేశ్వరరావు తన మనస్సులోని ఆలోచనను పైకి పొక్కనివ్వకుండా తగు జాగ్రత్తలన్నీ తీసుకున్నాడు.

ఆరోజు గడిచింది. ఆవారం గడిచిపోయింది.

ఆమనిషి మారలేదు. ఆమనస్సు తీరుకు రాలేదు.

ఆపత్రిక పొట్లాల రూపంలో చేతులు మారుతున్నది. దాని ప్రభావంమాత్రం వెంకటేశ్వరరావును విడనాడనని భీష్మించుకుర్చుని, కొట్లాటకంటె ఘోరంగా అతని మనస్సులో కలవరాన్ని రేకెత్తింప జేస్తున్నది. బేడ డబ్బులు ఖర్చుపెట్టగా, లక్షరూపాయలు పిచ్చి సంతోషాన్ని ప్రసాదించింది. ఇంకా ఎన్నికోట్ల విలువను ఇకముందు చేకూర్చగలదో ఎవరు చెప్పగలరు?

మళ్ళీ ఆదివారం గిర్రున తిరిగొచ్చింది.

ఉదయాన్నే అరకప్పు కాఫీ సేవించి ఒక అర్ధగంటసేపు పేపరు చదవడానికి సమకట్టాడు వెంకటేశ్వరరావు. అదే పేజీలో, అదే ''కాలం''లో, అదే రాశి క్రింద ఈ వారం వర్తమానం ఏమిటో సావధానంగా చిత్తగించాడు.

''మిమ్మలను మోసంచేయాలని తలపెట్టిన వారివల్ల, మిమ్మల్ను మభ్యపెట్టాలని చూచే వారివల్ల, మిమ్మల్ని వేధించి హింసించాలనే క్రూరత్వంగల వారివల్ల మీకు తాత్కాలికంగా భయాందోళనలు కలిగించే ఘట్టాలు కొన్ని సంభవించవచ్చు. మీ గ్రహస్థితి ఉచ్చంలో నున్నప్పటికీ, పాపీ చిరాయువన్నట్టు, నీచులస్థితి అక్కరకురావడంవల్ల మీ రనుకున్న పనులు నెరవేరక పోవడం అత్యంత సమంజసం మాత్రమే. అంతమాత్రంచేత మీనిశ్చయాలన్నీ

నీరుగారిపోయి, మీరు బేజారెత్తవలసిన అవసరంలేదంటాను. ఆపదలో ధైర్యం వహించిన వారికే మహోజ్వలమైన భవిష్యత్తు. గుండె చెదిరినవారికి మహోధృతమైన కష్టపరంపర అన్న ఆర్యోక్తిని జ్ఞప్తియందుంచుకోండి..."

వెంకటేశ్వరరావుకు మళ్ళీ ఇదొక పెద్ద సమస్యగానే పరిణమించింది. కాని ఆటవిడుపు ఆనందంగానే కూర్చబడినందుకు సంతోషించక పోలేదు.

వెర్రిచూపులు చూస్తూ చుట్టూ గోడలమీద వస్తువులను లెక్కబెడుతున్నాడు వెంకటేశ్వర రావు.

"నాన్నా! నాన్నా!" అంటూ పిల్లవాడు గంతులు వేసుకుంటూ వెంకటేశ్వరరావును సమీపించి అతని కార్యకలాపాలకు అంతరాయం కలిగించాడు.

నాన్నా! నిన్న సాయంకాలమే, మరే, మా పంతులుగారు పాఠం చెబుతూ, మధ్యలోనే ఓ మాంచి పిట్టకథ చెప్పారు నాన్నా"

"ఏమిటోయ్! అంత సంబరంగా వుందిగా ఆ కథ! ఏదీ సంగతేమిటో చెప్పు నేనూ వింటాను" అన్నాడు వెంకటేశ్వరరావు.

"మరిటా, ఒంటె, ఎడారిలో ప్రయాణం చేసేటప్పుడు దోవలో దానికెక్కడా ఆహారం దొరకదట"

"అవును"

"అక్కడక్కడ ముళ్ళ పొదలు, చిన్న చిన్నవి, బాగా ఎండిపోయినవి, గట్టిగా గుచ్చుకునేవి వుంటాయట. పోతూపోతూ ఆపొదను అందుకుని ముళ్ళను నములుతుందట. నోటినిండా ఆ ముళ్ళు గుచ్చుకుని రక్తం కారుతుందట. ఆ నెత్తురు ముళ్ళనుండే వచ్చిందని ఒంటె చాలా సంతోషిస్తుందట. ఆ నెత్తురును చప్పరిస్తూ, 'ఆహా! ముళ్ళు ఎంత కమ్మగా వుంటాయి!' అనుకుంటుందట ఒంటె. ఏం నాన్నా! కథ బాగుండలా?"

"భలే కథరా" అంటూ ఆలోచనలో పడ్డాడు వెంకటేశ్వరరావు.

యువకుల దృష్టీ, వృద్ధుల దృష్టీ, ఎన్నడూ కలియవన్న సత్యం చాలామంది గ్రహించరు. వృద్ధులూ, కరడుకట్టిన మనస్సుకలవాళ్ళూ, అహేతుకంగా యువకుల జీవనోత్సాహాన్ని అరికట్టే ప్రయత్నంతో సంఘ చట్టాలు నిర్మిస్తారు. కాని యువకలోకం ఉత్సాహంగా జీవించక తప్పదు. కళ, సారస్వతం వీటిలోని ఆధ్యాత్మ కౌన్నత్యం గురించి వృద్ధులు గొంతులు బొంగురుపోయేట్లు ఉపన్యాసాలిచ్చినా లాభం ఉండదు. నువ్వు యౌవనంలో ఉన్నంతకాలం భగవత్ సంకీర్తనకంటె నెచ్చెలి సాన్నిధ్యంలోనే ఎక్కువ ఆనందం పొందగల్గుతారు.

కేవలం హేతువాద దృష్టితో ఆలోచిస్తే, యితరుల తృప్తికోసం మన ఆనందాన్ని త్యాగం చెయ్యాలన్న సూక్తి అర్థవిహీనంగా గోచరిస్తుంది... త్యాగం కోసమే త్యాగం అనడం మెచ్చుకోదగనిది. మనిషి ఏదైనా ఒక త్యాగం చెయ్యడానికి నిశ్చయించుకున్నప్పుడు, అది నిజంగా అవసరమా అని ఆలోచించి మరీ చెయ్యడం మంచిది. కాని, అత్యంత క్షుద్రమైన విషయాలకోసం ఒకొక్కప్పుడు మానవుడు త్యాగం చేస్తున్నాడంటే, ఆ త్యాగంలోనే అతనికెంతో ఆనందం ఉండి ఉండాలి.

—సోమర్ సెట్ మాఘమ్.

దుకు అన్ని విధాలా అవకాశాలు కన్పిస్తున్నవి. బుధుడు ఉచ్ఛస్థితిలో నుండటంవల్ల మీ తెలివి తేటలు అక్షరాలా అమల్లోకి వస్తాయి. ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా, భీరువులై పారిపోక, ధీరులుగా నిలబడి కార్యసాధనకు పూనుకోనండి. ఆప్తులని చెప్పుకుంటూ మిమ్మలను ఆగచాట్ల పాలుజేసేందుకు, అన్యాయానికి గురిచేసేందుకు, అక్రమానికి ఆలవాలం చేసేందుకు, అనేకమంది ప్రయత్నించవచ్చు. తస్మాత్ జాగ్రత! కేవలం నల్లగావున్నవి నీళ్ళు అని తెల్లగా వున్నవి పాలు అని మోసపోవద్దు. తాడువేసి పామని, పామువేసి తాడని అనిపించగలవాళ్ళు కొందరున్నారని మరువకండి. చాకచక్యం ప్రదర్శించి పురోగమించడానికి ఇదే మంచి తరుణం. చేతులారా జారవిడువకండి. మీ పిల్లల ఆరోగ్యాన్ని గురించి కొస్త శ్రద్ధ వహించడం సముచితం. భార్యదగ్గర మీ వృత్తి వ్యాపారాలకు సంబంధించిన రహస్యాలేవీ బయట పెట్టవద్దు. స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః అన్నారు [పె]ద్దలు!''

ఉక్కిరిబిక్కిరై పోయాడు వెంకటేశ్వరరావు. కొద్ది గజాల దూరంలో పిల్లవాడు విసిరిన బొంగరం గుక్కబట్టి గిర్రున తిరుగుతూన్నది. ఎంత ప్రయత్నించినప్పటికీ అతని మనస్సు మామూలు స్థాయిని చేరుకోలేక పోయింది.

అతని జీవిత వృక్షం విశాలమైన కొమ్మలుగా వ్యాపించబోతున్నది గదూ!

అతని భవిష్యత్తు బంగారుబరిణెలో భద్రంగా నుంచబడి 'సీల్' చేయబడిందా?

ఎంతమాట! ఆ ఆదివారం ఎంతటి పర్వదినం! ఎటువంటి శుభవార్త అందజేసిందం పేను!

కూర్చున్నవాడు తాపీగా లేచి నిలబడ్డాడు. ఆలోచన ఏమీ పాలుబోవటం లేదు. అంతకంతకూ అతని మనస్సుకూ, శరీరానికీ దూరం ఎక్కువైపోతున్నది.

ఆ రోజు క్షణం తీరికలేకుండా ప్రొద్దు క్రుంగిపోయింది. డబ్బు రూపంలో ఆదాకోసం భావ రూపంలో కుప్పలు తిప్పలుగా పెట్టుబడి కుమ్మరించేశాడు వెంకటేశ్వరరావు.

ఇదివరలో అనేకసార్లు వెంకటేశ్వరరావు వెర్రి మొర్రి ఆలోచనలతో తల్లకిందులైపోతున్నప్పుడు భార్య వెంటనే గ్రహించి ఆమె అమృతహస్తంతో అతని ముఖాన్ని తడుముతూ వేడెక్కిన బుర్రను చల్లార్చి తిరిగి విశ్రాంతి చేకూర్చేది. అయితే ఇప్పుడు అలాంటి అవకాశాన్ని ఆమెకు కలుగజేస్తే ఎంత ప్రమాదమో వెంటనే అంచనా వేసుకున్నవాడై, వెంకటేశ్వరరావు తన మనస్సులోని ఆలోచనను పైకి పొక్కనివ్వకుండా తగు జాగ్రత్తలన్నీ తీసుకున్నాడు.

ఆరోజు గడిచింది. ఆవారం గడిచిపోయింది.

ఆమనిషి మారలేదు. ఆమనస్సు తీరుకు రాలేదు.

ఆపత్రిక పొట్లాల రూపంలో చేతులు మారుతున్నది. దాని ప్రభావంమాత్రం వెంకటేశ్వరరావును విడనాడనని భీష్మించుకూర్చుని, కొట్లాటకంటె ఘోరంగా అతని మనస్సులో కలవరాన్ని రేకెత్తింప జేస్తున్నది. బేడ డబ్బులు ఖర్చుపెట్టగా, లక్షరూపాయలు పిచ్చి సంతోషాన్ని ప్రసాదించింది. ఇంకా ఎన్నికోట్ల విలువను ఇకముందు చేకూర్చగలదో ఎవరు చెప్పగలరు?

మళ్ళీ ఆదివారం గిర్రున తిరిగొచ్చింది.

ఉదయాన్నే అరకప్పు కాఫీ సేవించి ఒక అర్ధగంటసేపు పేపరు చదవడానికి సమకట్టాడు వెంకటేశ్వరరావు. అదే పేజీలో, అదే "కాలం"లో, అదే రాశి క్రింద ఈ వారం వర్తమానం ఏమిటో సావధానంగా చిత్తగించాడు.

''మిమ్మలను మోసంచేయాలని తలపెట్టిన వారివల్ల, మిమ్మల్ను మభ్యపెట్టాలని చూచే వారివల్ల, మిమ్మల్ని వేధించి హింసించాలనే క్రూరత్వంగల వారివల్ల మీకు తాత్కాలికంగా భయాందోళనలు కలిగించే ఘట్టాలు కొన్ని సంభవించవచ్చు. మీ గ్రహస్థితి ఉచ్ఛంలో నున్నప్పటికీ, పాపీ చిరాయువన్నట్టు, నీచులస్థితి అక్కరకురావడంవల్ల మీ రనుకున్న పనులు నెరవేరక పోవడం అత్యంత సమంజసం మాత్రమే. అంతమాత్రంచేత మీనిశ్చయాలన్నీ